ప్రజాశక్తి
మంగళవారం 4 మార్చి 2025
5
అనంతపురం

ఉపాధి పనులను పరిశీలిస్తూ కూలీల సమస్యలను తెలుసుకుంటున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

ఏసీబీ కేసులో చర్యలు..!

◆ సంత మార్కెట్ సొమ్ము పక్కదారి
◆ విచారణలో తేలడంతో చర్యలకు ప్రభుత్వం ఆదేశం



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం మార్కెట్ యార్డులో వారపు సంత సమయంలో వసూలు చేసిన డబ్బులను పక్కదోవ పట్టించారని అవినీతి నిరోధక శాఖ మోపిన అభియోగాలు రుజువు అయ్యాయి. దీంతో కొంతమంది సిబ్బందిపై చర్యలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మరికొందరిపై చర్యలను ఉపసంహరించింది.

కేసు పూర్వాపరాలు ఇలా...

అనంతపురం మార్కెట్‌యార్డులో వారంతపు సంతలో సుంకం వసూలు చేసే సమయంలో కొంత మంది సిబ్బంది చేతివాటంపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో 2018 ఏప్రిల్ 22వ తేదీన అవినీతి నిరోధక శాఖ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో సంత సుంకం వసూలు చేసే వారి వద్ద అనధికారిక సొమ్మున్నట్టు అప్పట్లో గుర్తించారు. వారి వద్ద రూ.64 వేల నగదు ఉండగా, రసీదులు తక్కువ ఉన్నట్టు గుర్తించారు. రసీదుల కంటే రూ.28 వేలు నగదు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. ఇందులో ఆరుగురిపై ఎసిబి కేసులు నమోదు చేసింది. మార్కెట్ కమిటీ డిప్యూటీ డైరెక్టర్ నూరుద్దీన్‌తోపాటు ఐదుగురు ఉద్యోగులపై అభియోగాలు మోపబడ్డాయి. పూర్తిస్థాయి శాఖపరమైన విచారణల అనంతరం కొంత మందిపై కేసులు ఉపసంహరణ అయ్యాయి. ఇందులో డిప్యూటీ డైరెక్టర్ నూరుద్దీన్‌తోపాటు మరో ఇద్దరున్నారు. కేసులో అభియోగాలు రుజువైన జూనియర్ మార్కెటింగ్ సూపర్‌వైజర్ బి.శంకర్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, సూపర్‌వైజర్ మహబూబ్ పీర్‌లపై ఏసిబి చర్యలకు ఆదేశించింది. వీరికి రెండు అన్యువల్ ఇంక్రిమెంట్లలో కోతలు పెడుతూ ఉత్తర్వులిచ్చింది.

ఏడేళ్లయినా వెంటాడిన కేసులు

ఏడేళ్ల క్రితం నమోదయిన కేసులు ఇప్పటి వరకు వెంటాడాయి. ఈ కేసులో అవినీతి నగదు చాలా తక్కువే అయినప్పటికీ ఉద్యోగులను మాత్రం వెంటాడిందనే చెప్పాలి. తప్పు చేస్తే చర్యలు ఎదుర్కొనక తప్పదన్నది విషయం ఏసిబి విచారణతో రుజువైంది. ఇక్కడి సిబ్బందిపై ఇప్పటికీ అనేక ఆరోపణలుంటున్నాయి. ప్రధానంగా ఉద్యానవన పంటల కొనుగోళ్ల విషయంలో వ్యాపారులు నిబంధనలు పాటించకుండా చూసీచూడనట్టుగా ఉంటున్నారనే ఆరోపణలున్నాయి. వ్యాపారులంతా ఏకమై రైతులకు ధర లభించకుండా చేస్తున్నారని రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు నిరసనలు చేపట్టిన ఘటనలూ ఉన్నాయి. వీటిపై సంబంధిత అధికారులు విచారణ జరిపిస్తే మరిన్ని వాస్తవులు వెలుగుచూసే అవకాశం ఉందని రైతుసంఘం నాయకులు చెబుతున్నారు.

ప్రభుత్వ విధానాలతో...

'ఉపాధి' నిర్వీర్యం..!

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న అసమర్థ, నిర్లక్ష్య విధానాలతో ఉపాధి హామీ చట్టం రోజురోజుకు నిర్వీర్యం అవుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ విమర్శించారు. గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఎం బృందం సోమవారం పరిశీలించింది. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గత ఐదు వారాలుగా పనిచేసినా ఒక్క రూపాయి కూడా కూలి డబ్బులు రాలేదని కూలీలు తెలిపారు. భూమి గట్టిగా ఉండడంతో రోజు కూలి వంద రూపాయలకు మించి రావడం లేదన్నారు. గుంటికింద సుబ్బరాయుడు గుడి దగ్గర చేసిన పనులకు రోజుకు రూ.45 కూలి వచ్చిందన్నారు. ఇద్దరు కూలీలు రోజుకు రెండు క్యూబిక్ మీటర్ల పని చేస్తేనే పూర్తి కూలీ ఇస్తామని అధికారులు చెబుతున్నారని వాపోయారు. వారంలో మూడు సార్లు గడారు పదును పెట్టించాల్సి రావడంతో రూ.150 దానికే ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. అనంతరం రాంభూపాల్ మాట్లాడుతూ చేసిన పనికి సకాలంలో కూలి డబ్బులు ఇవ్వకపోతే కూలీల కుటుంబ జీవనం ఎలా సాగుతుందో ప్రభుత్వం గుర్తించాలన్నారు. పనుల గుర్తింపులో నిర్లక్ష్యం, అనువైన చోట పనులు కల్పించకపోవడం వల్ల కూలీలు ఉపాధికి దూరం అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే ఉపాధి హామీ పథకం పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. పే స్లిప్పులు అమలు చేయకపోవడం, పనికి హాజరైన కూలీల మస్టర్‌లను కూలీలకు అందుబాటులో పారదర్శకంగా ఉంచకపోవడంతో లక్షల రూపాయల అవినీతి జరుగుతోందన్నారు. గతంలో వికలాంగ కూలీలకు గ్రామానికి దగ్గరలో పని పెట్టేవారని, కూలీలకు ఆటో ఛార్జీ కింద రూ.50 మజ్జిగ, మంచినీటి వసతి కల్పించేవారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఇలాంటి ఏ సౌకర్యం అమలు చేయడం లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనం చేసేందుకు బడ్జెట్లో నిధులు కోత పెట్టడమే కాకుండా, గతంలో ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను కూడా రద్దు చేసిందని విమర్శించారు. పేదల గురించి పేదరిక నిర్మూలన గురించి మాట్లాడే రాష్ట్ర పాలకులు కేంద్రం అనుసరిస్తున్న ఉపాధి హామీ కూలీల వ్యతిరేక విధానాలను ప్రశ్నించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పరిరక్షణకు కూలీలు ఐక్యంగా పోరాటం సాగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండల సిపిఎం నాయకులు నాగార్జున రెడ్డి, రామసుబ్బారెడ్డి, వలి, రవి, సుబ్బన్న, మల్లికార్జున, కూలీలు పాల్గొన్నారు.

ఎఎఫ్ ఎకాలజీలో కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఏఎఫ్ ఎకాలజీ సెంట్‌లో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఏఎఫ్ ఎకాలజి సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి.మల్లారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో 60 రోజుల పాటు నిరుద్యోగ యువతీ, యువకులకులకు కంప్యూటర్ కోర్సుల్లో అత్యుత్తమ ఉపాధి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కోర్సు వ్యవధి 45 రోజులు అన్నారు. 20 నుంచి 35 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగి ఉండి, ఇంటర్మీడియట్ పాస్, డిప్లమో పాస్, డిగ్రీ పాస్, ఫెయిల్, ఇంజినీరింగ్ పాస్, ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి ఇందుకు అర్హులన్నారు. విక్షణకాలంలో మధ్యాహ్న భోజనం ఉచితమన్నారు. ఎఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తయిన తదనంతరం ప్రతి విద్యార్థికీ సర్టిఫికేట్ ఇస్తారని తెలిపారు. శిక్షణానంతరం ప్రతి విద్యార్థికి 100 శాతం వివిధ సంస్థలలో ఉద్యోగ అవకాశాల పొందడానికి సహకారం కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు అనంతపురం శిక్షణ కేంద్రం ఎఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్‌డిటి స్టేడియం ఎదురుగా సంప్రదించాలని తెలిపారు. 7396950345 ఫోన్ నెంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చున్నారు.

పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

ద్వితీయ ఇంటర్ పరీక్షలకు

334 మంది గైర్హాజరు

ప్రజాశక్తి అనంతపురం సిటీ

జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు పరీక్షకు 334 మంది గైర్హాజరయ్యారని జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎం.వెంకటరమణ నాయక్ తెలిపారు. జనరల్ విద్యార్థులు 20,183 మందికి గానూ 19,849 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1769మందికి 1726 మంది హాజరై 43 మంది గైర్హాజరయ్యారు.

మహిళలు, విద్యార్థినులకు ఆత్మరక్షణ నైపుణ్యాలు అవసరం

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడంలో మహిళలే స్వయంగా ఆత్మ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థినులకు ఆత్మ రక్షణ నైపుణ్యాలను నేర్పించే అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని విద్యుత్ నగర్ శ్రీకష్ణదేవరాయ మున్సిపల్ హైస్కూల్లో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం విద్యార్థులకే కాకుండా మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినుల తల్లులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఆత్మరక్షణ, మానసిక ధైర్యం తదితర అంశాలపై విద్యార్థులకు, యువతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 495 ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న 45,640 మంది విద్యార్థులకు 20 సెషన్లలో ఈ నైపుణ్యాలను నేర్పించనున్నట్లు తెలిపారు. ఆడది అబల కాదు సబల అని నిరూపించేలా అనంత మహిళా శక్తి ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తహశీల్దార్ హరికుమార్, ఎంఇఒ వెంకటస్వామి సమగ్ర శిక్ష సిఎంఒ గోపాలకృష్ణ, ఎఎంఒ చంద్రశేఖర్ రెడ్డి, గురువుని కృష్ణ, నారాయణస్వామి, పాఠశాల హెచ్ఎం శామ్సన్ కుమార్, శిక్షణ నిర్వాహకులు మురళి, రవి, స్వరాజ్యలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భానుజా పాల్గొన్నారు.

ఆత్మరక్షణ నైపుణ్యంపై విద్యార్థులకు అవగాన కల్పిస్తున్న శిక్షకులు

డంపింగ్ యార్డును తరలించాలి

మేయర్, కమిషనర్‌కు వామపక్షాల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరానికి ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డును తొలగించాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, మేయర్ మహమ్మద్ వసీంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజీవ్‌కాలనీ సర్పంచు ఆశాబీ, సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌కాలనీ పంచాయతీలో ఉన్న ప్రజలందరూ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యార్డు నుంచి విషపూరితమైన గాలి, దుర్వాసన వెదజల్లుతుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. లెక్చరర్స్ కాలనీ ప్రెసిడెంట్ ఆర్ఐఒ కిష్టప్ప, సురేష్, విశ్రాంత ప్రిన్సిపాల్ భాస్కర్, టివి.రెడ్డి, బాలకృష్ణ మాట్లాడుతూ ఉన్నతమైన ఉద్యోగాల్లో ఉండి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చిన సొమ్ముతో ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని ఇళ్లు కట్టుకుంటే డంపింగ్ యార్డు వల్ల తమ ఆరోగ్యాలు నాశనం అవుతున్నాయన్నారు. వెంటనే డంపింగ్ యార్డును తరలించాలని కోరారు. ఇందుకు మేయర్, కమిషనర్ స్పందిస్తూ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా యార్డును తరలించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ మాజీ సర్పంచు హుస్సేన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వీరనారప్ప, టిడిపి నాయకులు రసూల్, రాజీవ్‌కాలనీ ఉపసర్పంచు మసూద్, సిపిఎం నగర నాయకులు వెంకట నారాయణ, ముర్తుజా, సీన, వెంకటేష్, ఓబిలేష్, లతీఫ్, ఎర్రిస్వామి, వరలక్ష్మి, నూరుల్లా, అనిల్, ఇస్మాయిల్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు, కాలనీవాసులు

కుంటలో నిర్మాణం కోసం చేసిన తవ్వకాలు

కుంటలో నిర్మాణాలకు తవ్వకాలు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని కోటలో ఉన్న ఉపచరిత కుంటలో నిర్మాణాల కోసం పెద్దఎత్తున గుంతలు తీశారు. ఈ కుంటకు ఓ వైపు వెంకటరమణస్వామి, జంబుకేశ్వరస్వామి ఆలయాలు, గుట్టపై దర్గా ఉన్నాయి. మరోవైపు పశువుల దొడ్లు, పాకలు, వివిధ నిర్మాణాల పేరిట కుంట స్థలం ఆక్రమణలకు గురైంది. కొత్తగా అక్కడ నిర్మాణాల కోసం పెద్ద ఎత్తున గుంతలు తవ్వి కంకర, ఇతర నిర్మాణ సామగ్రి తరలించడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల అధికారులు చర్యలు తీసుకుని కుంట ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోండి

ఒక్కొక్కరికి రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కూడేరు మండలం కమ్మూరు దగ్గర ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో అక్కా చెల్లెళ్లతో పాటు చిన్నారి మతి చెందడం విచాకరం అన్నారు. వారి మతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మతులకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. తీవ్ర గాయాలైన వారికి మెరుగైన వైద్య సహాయం, కుటుంబ పోషణకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రమాదానికి కారకులైన వారిని తప్పించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు మతుల బంధువులు అనుమానాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఇలాంటి కేసుల్లో ధనవంతుల పిల్లలు ఉండడంతో కేసును తారుమారు చేస్తున్న సంఘటనలు జరిగాయని గుర్తు చేశారు. అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకున్న వారిని కేసు నుంచి తప్పించేందుకు ఎంతటి వారు ప్రయత్నించిన పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆయన కోరారు. బాధిత కుటుంబాల పిల్లలకు విద్య, వైద్యం మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తూతూమంత్రంగా ప్రజావేదిక

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్వహించే ప్రజావేదికను ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సోమవారం డ్వామా పిడి సలీం బాషా ఆధ్వర్యంలో తూతూమంత్రంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి వాస్తవాలను తేల్చేందుకు, అక్రమాలను వెలికితీసేందుకు నిర్వహించే ప్రజావేదిక ఆయా గ్రామాల ప్రజలు లేకుండానే నిర్వహించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా రూ. 1,22,500 జరిమానా విధించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. చదం గ్రామంలో రూ. 4.99లక్షల పనులకు సంబంధించి విచారణకు ఆదేశించారు. రూ. 16 వేలు ఫైన్ విధించారు. నాగిరెడ్డిపల్లి పంచాయతీకి సంబంధించి రూ. 18వేలు రికవరీ, రూ. 35 వేలు ఫైన్, జుంజురాంపల్లికి సంబంధించి రూ. 28 వేలు ఫైన్, రూ. 7వేలు రికవరీ, కెంచానపల్లికి సంబంధించి రూ. 21వేలు ఫైన్, రూ. 5వేలు రికవరీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు వెంకట శివారెడ్డి, ఎపిడి ఆయిషా, ఎంపిడిఒ కొండన్న, ఈసి భారతి, ఎస్ఆర్‌పిలు పాల్గొన్నారు.

యానిమేటర్లకు శిక్షణ

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

గ్రామ సంఘాలు అభివృద్ధి చెందాలంటే యానిమేటర్లే కీలకమని డిఆర్‌డిఎ కళ్యాణదుర్గం క్లస్టర్ ఎలొసి సిసి గోవిందరాజులు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం కొత్త గ్రామ సంఘాల యానిమేటర్లకు మండల సమైక్య అధ్యక్షురాలు వనజమ్మ అధ్యక్షతన డిఆర్‌పి నాగభూషణ శిక్షణ ఇచ్చారు. రెండు రోజులు జరిగే శిక్షణలో భాగంగా ప్రధానంగా గ్రామ సంఘాల పుస్తకాల నిర్వ హణ, సెర్ప్ ప్రాజెక్ట్ అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామ సంఘాల అభివృద్ధికి శిక్షణ తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ సీసీలు కామరాజు, శ్యామన్న, తిప్పేస్వామి, దొన తిమ్మప్ప, మండల సమైక్య అకౌంటెంట్ ప్రతాప్ యానిమేటర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని బాలగంగాధర్ తిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం పట్టణంలోని ద్వారకామయి క్లినిక్ నిర్వాహకులు పశుపతినాథ్‌రెడ్డి, యువచంద్రిక పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరేగౌడ్ర, మంజునాథ్‌గౌడ్ హాజరై పంపిణీ చేశారు. శ్రీరామ్ ఫౌండేషన్ నిర్వాహకులు అనూష, అంజి ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ప్రాథమిక పాఠశాలలను బలహీనం చేయొద్దు : యుటిఎఫ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మోడల్ ప్రైమరీ పాఠశాలల పేరుతో ప్రాథమిక పాఠశాలలను బలహీనపరిచే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర పూర్వపు కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో 5 తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండే ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల చేస్తామని, ఆ పంచాయతీలో మిగిలిన ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరుగతులను మోడల్ ప్రైమరీ స్కూల్‌కు బదిలీ చేసే విధంగా తీర్మాణం చేయాలని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను పాఠశాల విద్యా శాఖ ఆదేశించడాన్ని యుటిఎఫ్‌గా వ్యతిరేకించారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించే సందర్భాల్లో పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఎక్కడ నిర్వహించాలో పాఠశాల విద్యా కమిటీలతో చర్చిస్తామని, తల్లిదండ్రుల ఆమోదంతో మాత్రమే చర్యలు తీసుకుంటామని పాఠశాల విద్యా శాఖ అధికారులు చెప్పారని గుర్తు చేశారు. దీనికి భిన్నంగా మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి, ఆ పంచాయతీలోని మిగిలిన ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరుగతులను తరలించడానికి అభ్యంతరం లేదనే పేరుతో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు తీర్మాణాలు చేయాలని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీలో 50 మంది విద్యార్థుల సంఖ్య 50 దాటిన ప్రతి ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మార్చాలని, మిగిలిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

బొమ్మలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కుందుర్పి

మండలంలోని బెస్తరపల్లి గ్రామంలో వెలసిన శ్రీబొమ్మలింగేశ్వరస్వామిని సోమవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు దర్శించుకున్నారు. గుడికట్ల సంబరాల్లో భాగంగా గత రెండు రోజులుగా ఆంధ్ర, కర్నాటకలోని నలుమూలల నుంచి 200కు పైగా గుడికట్ల ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీబొమ్మలింగేశ్వరస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దాదాపు 15 ఎకరాల ఉన్న స్థలానికి ప్రహరీ నిర్మించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బెస్తరపల్లి గ్రామ వాసి జికె.కృష్ణమూర్తి వచ్చిన భక్తులకు గత మూడు రోజులగా అన్నదానం ఏర్పాటు చేశాడు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు సాంబశివుడు, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య, ఎమ్మెల్యే అమిలినేని అల్లుడు ధర్మతేజ, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఎమ్మెల్యే చొరవతోనే వంతెన నిర్మాణం : సర్పంచి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతోనే మండలంలోని సూగేపల్లి గ్రామంలో వంతెన నిర్మాణం చేపట్టామని సర్పంచి మల్లెల వనిత తెలిపారు. ఆమె సోమవారం సూగేపల్లి, కోనాపురం, కొండాపురం నాయకులతో కలిసి వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువై వంతెన పూర్తిగా దెబ్బతినిందన్నారు. తద్వారా గ్రామానికి వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించడంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీరాజ్ శాఖ నిధుల నుంచి రూ. 18 లక్షలు మంజూరు చేయించారన్నారు. టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో 70 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఆమె వెంట నాయకులు అంకె ఓబులేసు, అక్కన్న, నల్లమల, పాపంపల్లి నాగరాజు, దండు తిప్పేస్వామి, దండు కరేగౌడ, సోమశేఖర్, హనుమంతప్ప, హరిజన లోకేష్, సిద్ధప్ప ఉన్నారు.

సూగేపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన వంతెన

పింఛన్ల పంపిణీ నుంచి మినహాయించాలని వినతి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

సామాజిక పింఛన్లను పంపిణీ నుంచి తమను మినహాయించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఇఒఆర్‌డి నరసింహారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు శకుంతల, నియోజకవర్గ నాయకురాలు జ్యోతిలత, గోవిందమ్మ, సిఐటియు మండల నాయకులు దస్తగిరి, మద్దిలేటి తదితరులు మాట్లాడుతూ అప్పేచెర్ల పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న రామాంజనేయులు బుర్నాకుంట, ముప్పాలగుత్తి గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలను తాను చెప్పింది చేయాల్సిందే అంటూ పరుష పదజాలంతో దూషిస్తున్నాడని వాపోయారు. పరుషపదజాలంతో దూషించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

ఎంబిబిఎస్ పట్టా అందుకున్న పి.నిరంజన్

ఉరవకొండ : విడపనకల్లు మండల పరిధిలోని కరకముక్కల గ్రామానికి చెందిన గోపాల్, ఉమాదేవి దంపతుల కుమారుడు పి.నిరంజన్ వెంకటేశ్వర మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి కాన్వకేషన్ డిగ్రీ పట్టా అందుకున్నారు. కుమారుడు ఎంబిబిఎస్ పూర్తి చేసి పట్టా అందుకోవడంతో తల్లిదండ్రులతోపాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కరకముక్కల గ్రామంలోనే మొట్టమొదటి ఎంబిబిఎస్ సీట్ సాధించిన వ్యక్తిగా పి.నిరంజన్ సొంతం చేసుకున్నాడు.

తవ్వకాలు ఆపాలని వినతి

పుట్లూరు : మండలంలోని శనగలగూడూరు ప్రాంతంలో ఒఎన్‌జిసి కంపెనీ వారు గ్యాస్, ఖనిజ నిక్షేపాల కోసం చేపడుతున్న తవ్వకాలను వెంటనే ఆపాలని గ్రామానికి చెందిన రైతులు కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తవ్వకాల వల్ల గ్రామంలో భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు. దీనికితోడు కాలుష్యం పెరిగే అవకాశం ఉందన్నారు. అనుమతి లేకుండా చేస్తున్న తవ్వకాలను త్వరలోనే అడ్డుకుంటామన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నార్పల : వెంకట్ వకుళ ఫౌండేషన్ ఛైర్మన్, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయ అవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

శింగనమల : మండల పరిధిలోని తరిమెల గ్రామంలో ఉన్న భైరవ ఫర్టిలైజర్, నిత్యశ్రీ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాలను గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా దాదాపు రూ.3,65,309 విలువజేసే మందులను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్, కల్లుమడి, తరిమెల రైతుసేవా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది నవీన్, ఆది నారాయణ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో బకాయిపడ్డ ఆస్తి పన్నుల వసూళ్లపై అధికారులు సోమవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇందులో భాగంగా మున్సిపల్ రెవెన్యూ అధికారి కమలాకర్ సతీష్, ఆర్ఐ షేక్షావలి వివిధ వార్డుల్లో తిరుగుతూ ఇంటి, కొళాయి పన్నులను వసూలు చేశారు. ప్రజలు పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
I.A. No:537/2022 in O.S. No:217/2019
Between:
Yerakuruva Lakshmi Devi
@ Bandi Lakshmi Devi ...**Petitioner/Plaintiff**
And
Bandi Nagaraju and others
...**Respondants/Defendants**
Notice to Respondat/Defendant
R3: Aviligonda Lakshmi W/o Late Aviligonda Suresh D/o Bandi Nagaraju R/at D.No:3/42-A, Kadadarakunta Village, Kuderu Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో Respondant/Defendant అయిన మీ హాజరు నిమిత్తము 20-03-2025వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Sreenivasa Reddy, Advocate,
Ananthapuram. Cell: 9848226646.

IN THE COURT OF THE DISTRICT JUDGE: ANANTAPURAMU
G.W.O.P.No. 11/2025
(In the matter of property relating to the minors K.S.Srija and K.S.Sanjana)
Between:
K.S.Manjula W/o Late K.S.Srinivas Kumar, Hindu, 53 years, House wife, #17, Padma Nilaya, 1st main, 4th cross, Doddanekkundi, Ramaiah Reddy Layout, Bangalore North, Marathahalli colony, Bengaluru, Karnataka state. ...**Petitiner.**
And
Nil: ...**Respondents**
బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసులో మైనరు అయిన K.S.Srija and K.S.Sanjana లకు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీ దాకలు చేసి యున్నారు. సదరి కేసు 13/03/2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.
SCHEDULE
Property situated in the RD and SRD of Anantapuramu and within the village and panchayat limits of Rapthadu;
Babu.Viv: G.Dry: **Sy.No**; 4-4, **A.C**:2.04 Cents,
Babu.Viv:G.Dry: **Sy.No**; 5-3:, **A.C**:1-77 Cents,
Babu.Viv: G.Dry: **Sy.No**; 6-2, **A.C**:9.96 Cents
Total: A.C: 13.77 Cents out of it A C 7.88 1/2 Cents Out of it Plot Nos: 65,66 A C; 0.10 Cents; **Bounded by**:**East**-Road; **South**-Road; **West**-Plot Nos:47,48; **North**-Plot No:67; **Measurements**: **East-West**: 66 feet or 20.12 meters; **North-South**: 66 feet or 20.12 meters;
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
A.Suresh Kumar, Advocate,
Ananthapuramu. Cell: 94402 04098.

IN THE COURT OF THE V ADDITIONAL CIVIL JUDGE AT BALLARI
O.S.No: 443/2022
Between:
Boya Gangamma & others. ...**Plaintiffs**
and
Mallaiah & Others. ...**Defendants.**
SUMMONS / NOTICE TO DEFENDANT No.2
Defendant No.2
Ambamma W/o Guruswamy D/o Mallaiah, aged about 45 years, Balaguddam Village, Bommanahal Mandalam, Rayadurg Taluk, Anantapur District, Andhra Pradesh.The above named Plaintiff has filed the above suit for Partition and Separate Possession of the Schedule Property shown in the suit.Therefore the said Defendant No.2 is hereby directed to appear before this Hon'ble Court either in person or through Counsel and file Written Statement / Objections in the suit, on 20-03-2025 at 11:00 AM failing which the matter will be heard Ex-Parte.Given under my hand and seal of the court on this day 21/2/25
(By the Order of the Court)
IRFAN
Advocate for the Plaintiff
Chief Ministerial Officer
Sherastedar.
V.A C.J. & J.M.F.C Court
V ADDL.Civil Judge,
Ballari

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIOL JUDGE: ANANTAPURAM.
O.S. 1328 /2023
Between:
Andhra Pragathi Grameena Bank, Kuderu Repd. By its Manager, Head Office, Kadapa.
...**Plaintiff**
and
K. Vasundara & another ...**Defendants.**
NOTICE TO DEFENDANT
To,
K.Vasundara W/o Ramakrishna, Aravakur (V) Kuderu (M), Anantapuram Dist.
పై దావాలో గ్రామీణ బ్యాంకు, కూడేరు వారు నీపైన వ్యవసాయ ఋణము వసూలుకు గాను దావా వేసి యున్నారు. ఇందులకు నీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట తేది:06/05/2025న ఉదయం 10:30 గంIIలకు కోర్టువారి ఎదుట ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ తెలుపుకొనవలెను.లేనంతట నీ పరోక్షమందు తీర్మానించబడును.
T.Ranga Reddy,
Advocate for the Plaintiff

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), GOOTY.
E.P.NO. 38 / 2021 IN O.S.NO. 158 / 2018
Between:
P.Chidananda Reddy ...**D.Hr.**
AND
1] K.Surya Narayana
2] K.Uma Devi ...**J.Dr. 1 & 2**
వేలం ప్రకటన
పై D.Hr. తనకు J.Drs నుండి రావలసిన డిక్రీ బాపతు పైకం రూ.17,38,665/-లు రాగోరి, J Dr No.2 హక్కు స్వాధీన అనుభవంలో వున్న క్రింది షెడ్యూలులోని స్థిరాస్థిని దావా తీర్పునకు ముందే జప్తి చేసి, వేలమునకు తెచ్చి వుంటున్నాడు.కనుక 17/03/2025వ తేది సదరు కోర్టు వద్ద జరుగు బహిరంగ వేలములో పాల్గొనదలచిన సవాలు దార్లు వాయిదా దినం తేది.17/03/2025 ఉదయం 10:30 గంటలకు స్వయముగా హాజరై వేలపు షరతులకు లోనై జరుగు వేలంలో పాల్గొనవలసినదిగా ఈ నోటీసు మూలకంగా తెలియపరచడమైనది.
SCHEDULE
House having Ground Floor & First Floor bearing Door No. 20/141-B2 situated in Sy.No.445/C2 at Hanumesh Nagar within Guntakal Municipal Area within SRD of Guntakal and RD of Ananthapuram with the following particulars
Boundaries :
East : House bearing D.No. 20/140C of Sreenivasa Murthy
West : House bearing D.No.20/141-B1 of K.Murali Krishna
North: Road, **South** : House of Govindu
In between house measuring :
East - West 11 Feet or 3.35 Mts
North - South 33 Feet or 10.06 Mts
D.Hr.Value :: Rs. 20,00,000-00
Amin Value :: Rs. 30,00,000-00
// By Order of the Court //
[S.EDURU VALI]
Advocate for the D.Hr

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), GOOTY.
E.P.NO. 23 / 2021 IN O.S.NO. 157 / 2018
Between:
P.Chidananda Reddy ...**D.Hr.**
AND
1] K.Surya Narayana
2] K.Uma Devi ...**J.Dr. 1 & 2**
వేలం ప్రకటన
పై D.Hr. తనకు J.Drs నుండి రావలసిన డిక్రీ బాపతు పైకం రూ.11,78,492/-లు రాగోరి, J Dr No.2 హక్కు స్వాధీన అనుభవంలో వున్న క్రింది షెడ్యూలులోని స్థిరాస్థిని దావా తీర్పునకు ముందే జప్తి చేసి, వేలమునకు తెచ్చి వుంటున్నాడు.కనుక 17/03/2025వ తేది సదరు కోర్టు వద్ద జరుగు బహిరంగ వేలములో పాల్గొనదలచిన సవాలు దార్లు వాయిదా దినం తేది.17/03/2025 ఉదయం 10:30 గంటలకు స్వయముగా హాజరై వేలపు షరతులకు లోనై జరుగు వేలంలో పాల్గొనవలసినదిగా ఈ నోటీసు మూలకంగా తెలియపరచడమైనది.
SCHEDULE
House having Ground Floor & First Floor bearing Door No. 20/141-B2 situated in Sy No.445/C2 at Hanumesh Nagar within Guntakal Municipal Area within SRD of Guntakal and RD of Ananthapuram with the following particulars
Boundaries :
East : House bearing D.No. 20/140C of Sreenivasa Murthy
West : House bearing D.No.20/141-B1 of K.Murali Krishna
North: Road, **South** : House of Govindu
In between house measuring :
East - West 11 Feet or 3.35 Mts
North - South 33 Feet or 10.06 Mts
D.Hr.Value :: Rs. 20,00,000-00
Amin Value :: Rs. 30,00,000-00
// By Order of the Court //
[S.EDURU VALI]
Advocate for the D.Hr

రైతు పాదయాత్రను జయప్రదం చేయాలి

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-పామిడి

రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వతేదీ ఉరవకొండ నుంచి ప్రారంభం కానున్న రైతు పాదయాత్రను జయప్రదం చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గజరామ్‌పల్లి గ్రామంలోని శివాలయం వద్ద ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే మిర్చి డబ్బీరకం, కడ్డీ రకానికి క్వింటా రూ.50 వేలతో సింజెంటా, ఇతర రకాల మిరప రూ.25 వేలతో కొనుగోలు చేయాలని, ఖరీఫ్, రబీలో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం, బీమా ఇన్సూరెన్స్ ప్రకటించాలని, నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు రూ.లక్ష ఇవ్వాలని, సీడ్ జొన్నకు క్వింటా రూ.5వేలు మద్దతు ధర ప్రకటించాలని, కంపెనీలు దళారులు లేకుండా రైతులతో నేరుగా కొనే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పప్పుశనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా రూ.10వేలతో కొనుగోలు చేయాలని, షరతులు లేకుండా క్వింటా పత్తి రూ.10 వేలతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న ఉరవకొండ నుంచి పాదయాత్రగా 10వతేదీ కలెక్టర్ వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడుగూరు దస్తగిరి, రైతుసంఘం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, గజరామ్‌పల్లి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వతేదీ ఉరవకొండ నుంచి ప్రారంభం కానున్న రైతు పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు తరిమెల నాగరాజు, దస్తగిరి, అనిమిరెడ్డి, మల్లేష్, రైతులు నారాయణస్వామి, విజయ్‌కుమార్, సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న రైతుసంఘం, సిపిఎం నాయకులు

ఉరవకొండ : విడపనకల్ మండల పరిధిలోని హావళిగి గ్రామ సచివాలయం వద్ద, వజ్రకరూరు మండల కేంద్రంలో రైతు పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు, ఉపాధ్యక్షుడు విరుపాక్షి, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, కౌలు రైతుసంఘం నాయకులు ఎన్.ఓబులేసు, శ్రీధర్, భాస్కర్, మడకశిర, రామాంజి, నరసింహులు, లక్ష్మన్న, ఓబుళపతి, షేక్షావలి, సుధాకర్, నాగన్న, శివ, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : డీఎస్పీ

ప్రజాశక్తి-బెళుగుప్ప

మండలంలో పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఎస్పీ ఎ.శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మింగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్ఐ శివకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మట్కా ఆడటం, నాటుసారా విక్రయాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చిన్న, చిన్న గొడవలు పడి పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టుకుని కోర్టులు చుట్టూ తిరిగి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, ఏఎస్ఐ రామదాసు, హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు, శివశంకర్‌నాయక్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ ఎ.శ్రీనివాస్

ధర్నా చేస్తున్న బీడీ కార్మికులు, సిఐటియు నాయకులు

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి బీడీ అండ్ షిగర్ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ రజాక్‌వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో బీడీలు చుడుతో జీవనం సాగించే కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. కావున బీడీల రేట్లు పెంచడంతోపాటు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీడీ కార్మిక కన్వీనర్లు ఆరిఫా, షాను, రహీంబీ, హసీనా, కౌసర్, షబానా, నరసింహారెడ్డి, హనుమంతురెడ్డి, కెవిపిఎస్ నాయకులు నాగరాజు, శివ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సాలెం రాజు, శివమ్మ, బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ తాడిపత్రి డివిజన్ కన్వీనర్ ఉమాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో

మౌలిక వసతులు కల్పించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిందన్నారు. నాడు-నేడు అంటూ రూ.కోట్లు స్వాహా చేశారన్నారు. చేసిన అరకొర పనులను సగంలోనే నిలిపివేశారన్నారు. శింగనమల నియోజవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో దాదాపు 35 స్కూళ్లకు ప్రహరీలు లేవన్నారు. ముఖ్యంగా కెజిబివి పాఠశాలలో కనీసం ఐదు అడుగులు రక్షణ గోడలు లేకపోవడంతో కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు వాడుకుంటున్నారన్నారు. అలాగే పాఠశాల ఆవరణల్లో కుక్కలు, పాములు, పశువులు సంచరిస్తూ అపరిశుభ్రత నెలకొందన్నారు. వర్షాకాలంలో చెత్తా, చెదరాలతో కూడిన నీరు పాఠశాల ఆవరణలోకి రావడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. కావున పాఠశాలలకు ప్రహరీలు, తాగునీరు, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సభాపతి ద్వారా విద్యా శాఖ మంత్రి లోకేష్‌కు విన్నవించారు.

'పది'లో ప్రతిభ చాటాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

రాబోయే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో సత్తా చాటి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎస్ఐ ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం పది, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషా, ఉపాధ్యాయినులు, సచివాలయ మహిళా పోలీసులు ప్రత్యూష, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు తనిఖీ

ప్రజాశక్తి-ఉరవకొండ

రబీ సీజన్‌లో పంటల నమోదులో భాగంగా ట్రైనీ కలెక్టర్ వినూత్న సోమవారం గ్రామస్థాయిలో సూపర్‌చెక్ చేపట్టారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలో చిన్న హనుమప్ప, రాకెట్ల గ్రామానికి చెందిన ఉదయలక్ష్మి సాగు పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, టెక్నికల్ ఎఒ బాలానాయక్, ఆర్ఎస్‌కె సిబ్బంది భీమేష్, రాధిక, రామ్మూర్తి, రైతులు పాల్గొన్నారు.

టెంకాయల వేలంపాట

యాడికి : మండల కేంద్రంలోని శివలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం టెంకాయల వేలంపాట నిర్వహించారు. చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 7 నుంచి 17వ తేదీ వరకూ టెంకాయలు విక్రయించుకునేందుకు వేలంపాట నిర్వహించగా పెద్దపప్పూరు మండలం గార్లదిన్నె గ్రామానికి చెందిన హరినాథ్‌రెడ్డి రూ.2,40,116కు పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేలు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, బంగారు బాలా, తిరంపురం నీలకంఠ, కల్లమడి రామ్మూర్తి, ఇఒ దుర్గాప్రసాద్, తాండ్ర విక్రం, కోడూరు నీలకంఠారెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న వక్తలు

ఉరవకొండ : మండల పరిధిలోని షేక్షానపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పివి అనికేత్ ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ సోమవారం బాల్యవివా హాలు, టీనేజీ గర్భంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మూఢ నమ్మకాలు, ఇతర కారణాలతో ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేస్తున్నారన్నారు. ఫలితంగా టీనేజ్ గర్భం వచ్చి అనేక సమస్యలు ఏర్పడతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలు చేయకుండా ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ గోవింద్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, ఆరోగ్య సహాయకులు ఎం.నాగరాజు, ఎఎన్ఎం వరలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి చందన, అంగన్వాడీ కార్యకర్తలు రబియా, బి,మల్లేశ్వరి, నాగవేణి, ఆశా కార్యకర్తలు సువార్త, విరూపమ్మ పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టళ్లలో వసతులు కల్పించాలని వినతి

శింగనమల : నియోజకవర్గంలోని ఎస్సీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో అమరావతి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని బాలికలు, బాలుర సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, సాంఘిక సంక్షేమ శాఖ సంబంధించిన భవనాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ చెన్నోళ్ల తిరుపాలు, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీరో పావర్టీ సాధనే 'పి-4' లక్ష్యం



మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి

అనంతపురం కార్పొరేషన్ : జీరో పావర్టీ లక్ష్య సాధన కోసమే రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్, ప్రయివేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ పి-4 విధానాన్ని రూపొందించిందని కమిషనర్ బాలస్వామి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలను పెంచేందుకు జన్మభూమి స్ఫూర్తితో పీ-4 విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పేదలు ఆర్థిక సంస్కరణలతో ఉన్నత స్థితికి చేరుకోవాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. సర్వే ద్వారా గుర్తించిన పేదలకు ప్రభుత్వ పథకాలు, సీఎస్సార్ నిధులు, ఎన్‌ఆర్‌ఐల సహకారంతో కనీస జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ సమావేశంలో అధికారులు, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడికి గాయాలు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

చికిత్స పొందుతున్న కార్మికుడు శివ

మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుల్జార్‌పేటలో మురుగు కాలువపై సోమవారం బండలు తొలగిస్తుండగా పారిశుధ్య కార్మికుడు శివ చేతివేళ్లపై బండలు పడి తీవ్రగాయాలయ్యాయి. హుటాహుటిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. చితికిన వేళ్లకు 11 కుట్లుపడ్డాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, నగర కార్యదర్శి తిరుమలేష్ ప్రభుత్వాసుపత్రికి చేరుకుని కార్మికుడిని పరామర్శించారు. అలాగే ఎంహెచ్ఓ విష్ణుమూర్తి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని శివకు అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. మెరుగైన వైద్యం అందించడంతోపాటు నుజ్జునుజ్జు అయిన వేళకు 11 కుట్లు వేయించారు. తర్వాత మందులు అందజేశారు. వైద్యంతో కూడిన సెలవులు 20 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు.

కాగా ఆసుపత్రి బయట మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు రెండవ సర్కిల్లో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుడు ఎం.శివ గుల్జార్‌పేటలో నలుగురు చేసే పనిని ఒక్కడే చేయడంతో కాలువ మీద ఉన్న బండలు విరిగిపడి చేతి వేళ్లు నుజ్జునుజ్జు అయ్యాయన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో 1400 మంది కార్మికులు పని చేసే చోట కేవలం కేవలం 600 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారన్నారు. నగర ప్రజలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి పని భారం నుంచి కార్మికులకు విముక్తి కల్పించాలన్నారు.

వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులుగా హెచ్‌కె

డి.హీరేహాల్ : మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షులుగా హెచ్‌కె హనుమంతురెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా హనుమంతురెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన విభాగం అధ్యక్షులుగా నియమించడం సంతోషకరమన్నారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రామ్‌నగర్‌లో సిమెంట్ రోడ్డు తొలగింపు

అనంతపురం కార్పొరేషన్ : హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామ్‌నగర్‌లో ఉన్న ఓ ప్రయివేటు స్థలంలో 11ఏళ్ల క్రితం నిర్మించిన సిమెంటు రోడ్డును టౌన్ ప్లానింగ్ అధికారులు యంత్రాలతో సోమవారం ధ్వంసం చేశారు. ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా 4వ టౌన్ సిఐ సాయినాథ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎసిపి శిరీషా, టిపిఎస్ దుర్గాంజలి, మంజుల, డిఇఇ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి

అనంతపురం రూరల్ : నగర నడిబొడ్డున పిటిసి వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ఈడిగ, గౌడ, శెట్టి బలిజ, శ్రీశయన, యాత కులాల ప్రతినిధులు సోమవారం కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గీత కులం ప్రతినిధులు ఈడిగ వేణుగోపాల్, టీచర్ నారాయణస్వామి, లాలప్ప, నాగరాజు, తుమ్మల నారాయణస్వామి, జగదీష్, గంగాధర్, ప్రకాష్, నరేంద్ర, శ్రీశైలం రవి, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పేరెంట్స్ మీటింగ్

రాప్తాడు : మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రుల మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విబిఆర్.శర్మ, ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి, వైస్‌ఛైర్మన్ వెన్నెపూస రవీంద్రారెడ్డి, సిఇ టి.సాయిహర్ష మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి వెన్నెపూస రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ టి.విష్ణువర్ధన్, ఎఒ వెంకట శివారెడ్డి, హెచ్‌అండ్ఎస్ విభాగాధిపతి డి.మధుసూధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా విడుదల

అనంతపురం సిటీ : జిల్లా విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, పరిషత్, మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల కింద పని చేస్తున్న మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సాధారణ సీనియారిటీ జాబితాను జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు సోమవారం విడుదల చేశారు. ఈ సీనియారిటీ జాబితాను జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్ డిఇఒ బ్లాగ్‌లో పొందు పరిచినట్లు తెలిపారు. జాబితాపై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 10వ తేదీలోపు తగు ఆధారాలతో నగరంలోని శారదానగర్ జిల్లా సైన్సు సెంటర్‌లో సమర్పించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

కుటుంబ కలహాలతో బేల్దారి ఆత్మహత్య

రాయదుర్గం : పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలో ఓ ఇంట్లో సోమవారం హరిజన శ్రీనివాసులు(40) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బేల్దారి పని చేసుకుని జీవనం సాగించే శ్రీనివాసులు కర్నాటక రాష్ట్రంలోని మోక సమీపంలోని కల్లుకుంటనహళ్లి గ్రామంలో భార్యతో కలిసి కాపురం ఉండేవాడు. కుటుంబ కలహాల కారణంగా వారం రోజుల క్రితం స్వస్థలమైన రాయదుర్గం వచ్చాడు. చివరగా గురువారం స్థానికులను పలకరించాడు. ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండగా సోమవారం సాయంత్రం స్థానికులు కిటికీలో నుంచి చూడగా శ్రీనివాసులు పైకప్పునకు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని దించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత..

కుందుర్పి : మండల కేంద్రమైన కుందుర్పి గ్రామానికి చెందిన కురుబ అంకిత(26) కడుపునొప్పి తాళలేక ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. అంకిత కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధ పడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతోంది. సోమవారం ఉదయం భర్త, తల్లి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఆ సమయంలో భరించలేని కడుపునొప్పి రావడంతో ఇంట్లో పైకప్పు తీరుకు ఉరి వేసుకొంది. ఆమెకు భర్త నాగరాజు, ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.

వృద్ధురాలు అనుమానాస్పద మృతి

రాయదుర్గం : కాలిన స్థితిలో ఉన్న ఓ మహిళ మృతదేహాన్ని సోమవారం ఉదయం పట్టణంలోని బళ్లారి రోడ్డు ఉన్న పెట్రోల్ బంకు ఎదుట హనుమంతప్పకుంట వద్ద స్థానికులు గుర్తించారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆమెను పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన నాగలి శివమ్మ(69)గా గుర్తించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం సిఐ జయనాయక్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

గుత్తి : మండలంలోని బసినేపల్లి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గుంతకల్లుకు చెందిన జయరాజ్ అనే యువకుడు గుత్తిమీదుగా కర్నూలు జిల్లా ఆలూరుకి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. బసినేపల్లి గ్రామం వద్ద వెళుతున్న సమయంలో అతని వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆ యువకున్ని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రి తరలించారు.

అలసంద పంట దగ్ధం

డి.హీరేహాల్ : మండలంలోని నాగులాపురం గ్రామానికి చెందిన రైతు ఎర్రిస్వామికి చెందిన అలసంద వామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కాలిబూడిదైంది. దీంతో బాధిత రైతు లబోదిబోమన్నాడు. చేతికి వచ్చిన పంట దగ్ధం కావడంతో పూర్తిగా నష్టపోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.